క్లుప్తంగా

విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో పూజలు

పెద్దతిప్పసముద్రం : స్థానిక శ్రీ ప్రసన్న పార్వతీ సమేత విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నిర్వాహకులు సనగరం పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవాచకం, దేవనాంది పంచగవ్యము, మహా సంకల్పం, రక్షా స్తోత్రం ధారణ, మహా కుంభ స్థాపన, నవరత్న స్థాపన, అష్ట భంధన కళాక ర్షణ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం గోపూజ, శివాలయం ఆవు దూడకు నామకరణ మహోత్సవం, బారసాల కార్యక్రమాలను సంప్రదాయకంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

మహాభారత యజ్ఞం ప్రారంభం

పీలేరు రూరల్ : మండలంలోని కావలిపల్లె పంచాయతీ ఒంటిల్లులో శ్రీ పంచమవేద మహాభారతయజ్ఞం బుధవారం ధ్వజారోహణంతో ప్రారంభించారు. ఈ నెల 22 వ తేదీ వరకు 13 రోజుల పాటు పగలు హరికథ, రాత్ర నాటకాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు భాగవతారిణి కౌసల్య 'భీష్మ ప్రతిజ్ఞ' ఘట్టంపై హరికథాగానం చేశారు. రాత్రి నిర్వహించిన శ్రీకృష్ణలీలలు నాటకంకు ఉభదారులుగా సర్పంచ్ రెడ్డెమ్మ, నాగసురేంద్రరెడ్డి, కుమారుడు లోకనాథరెడ్డి, శ్రావణి వ్యవహరించారు.

ముగ్గురు జూదరుల అరెస్ట్

నిమ్మనపల్లె : పేకాట ఆడుతున్న ముగ్గురు జూదరులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వెంగంవారిపల్లె పంచాయతీ సైదాపేట సమీపంలో జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. దాడిలో ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుంచి రూ.3010లు సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

12న ఊటికి సమ్మర్ స్పెషల్ బస్సు

మదనపల్లె సిటీ : వేసవి సెలవులు పురస్కరించుకుని ప్రముఖ పర్యాటక కేంద్రమైన ఊటికి ఈనెల 12న ప్రత్యేక సమ్మర్ స్పెషల్ బస్సు నడపనున్నట్లు ఆర్టీసీ 2 డిపో మేనేజర్ ఆర్‌సీ నిరంజన్ తెలిపారు. 12న రాత్రి మదనపల్లె డిపో నుంచి బస్సు బయలుదేరి 13న తెల్లవారుజామున ఊటికి చేరుకుంటుందన్నారు. 14న ఊటి నుంచి కూనూరు హిల్‌స్టేషన్ చూసిన తరువాత రాత్రి మెట్టుపాలెంలో బయలుదేరి 15న ఉదయం మదనపల్లెకు చేరుకుంటుందన్నారు. రానుపోను చార్జీలు రూ.2250 చెల్లించాన్నారు. మరిన్ని వివరాలకు 9959225677, 9160186645ను సంప్రదించాలని కోరారు.

ట్రాన్స్‌కో ఈఈగా మునిచందర్

పీలేరు : పీలేరు ట్రాన్స్‌కో ఈఈగా మునిచందర్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఈఈగా పని చేస్తున్న సురేష్‌కుమార్ బదిలీపై తిరుపతి కార్పొరేట్ కార్యాలయానికి వెళ్లారు. తిరుపతి కార్పొరేట్ కార్యాయలంలో పని చేస్తున్న మునిచందర్ బదిలీపై పీలేరుకు వచ్చారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు. పలువురు ట్రాన్స్‌కో ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికారు.

మోడల్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

నిమ్మనపల్లె : మండలంలోని రెడ్డివారిపల్లె మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి 2023 - 24 విద్యా సంవత్సరానికిగానూ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కేఎస్ఎన్. మూర్తి తెలిపారు. ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.75లు, ఓసీ, బీసీ విద్యార్థులు రూ.150లు ఫీజు చెల్లించి ఈ నెల 25వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు జూన్ 11వ తేదీన ప్రవేశ అర్హత పరీక్ష మోడల్ స్కూల్‌లో నిర్వహిస్తామన్నారు. మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ నెంబరును 7013330684 సంప్రదించాలన్నారు.

సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలి

రాయచోటి అర్బన్ : ప్రతి ఒక్కరూ సైన్స్‌పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు మధుసూదన్‌రాజు అన్నారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వినోదం కార్యక్రమంలో ఆయన విద్యార్థుల ఎదుట సైన్స్ ప్రయోగాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. రాకెట్ ప్రయోగాన్ని విద్యార్థులకు ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఈ ప్రయోగానికి అగ్గిపుల్లలు, వాడిపడేసిన రీఫిల్ పెన్నును ఉపయోగించాడు. కిందకి నిప్పులు చిమ్ముతూ పైకి రీఫిల్ రాకెట్‌లా దూసుకుపోవడం విద్యార్థులలో ఉత్సాహాన్ని, ఆసక్తిని పెంపొందింపజేసింది. జపాన్‌లో రూపొందించిన బుల్లెట్ రైలు భౌతిక నియమాన్ని ప్రయోగం ద్వారా విద్యార్థులకు వివరించారు. ఘన, ద్రవ పదార్థాలలో విద్యుత్ ప్రసరణ అనే అంశానికి సంబంధించి ప్రయోగాలు చేసి అందులోని నియమాలను వివరించారు. అనంతరం ఒరిగామి కళలకు సంబంధించి రాజశేఖర్ విద్యార్థులకు మెలకువలు నేర్పించారు. జేవీవీ జిల్లా కార్యదర్శి రామయ్య, ఆంజనేయులు, రవీంద్రనాథరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి నిరంతర కృషి

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. పట్టణంలోని 34వవార్డులో కౌన్సిలర్ రామిశెట్టిశివయ్య ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ మనూజారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మున్సిపాలిటీ అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ బుక్‌లెట్‌లోని వివరాల మేరకు పథకాలు వర్తించాయా లేదా అని లబ్ధిదారులను ఆరా తీశారు. సంక్షేమ పథకాల అమలు తీరు..లోటుపాట్లతో పాటు సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మీ ముందుకు వచ్చామని ఎమ్మెల్యే ప్రజలతో చెప్పారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని, పట్టా మంజూరుచేసినా ఇంటి స్థలం చూపించలేదని, పెన్షన్ ఇప్పించాల్సిందిగా ఎమ్మెల్యేకు సమస్యలు చెప్పుకున్నారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత విభాగాల అధికారులకు, సచివాలయ ఉద్యోగులకు ప్రాధాన్యత క్రమంలో వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన అందించే దిశగా ముందుకు సాగుతున్నారన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు నేరుగా జమచేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో మరోసారి సీఎంగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే.ప్రమీల, ఏఈ స్నేహప్రియ, కౌన్సిలర్లు డిష్‌రామకృష్ణారెడ్డి, ఎస్వీ.రమణ, ఆర్.వి.శివారెడ్డి, ఎం.వి.రమణ, పాల్ చంద్రశేఖర్, మేస్త్రీశ్రీనివాసులు, వసీం, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ తట్టిశ్రీనివాసులు, సర్పంచ్ దండుకరుణాకర్‌రెడ్డి, శరత్, వైఎస్సార్ సీపీ నాయకులు శీలం రమేష్, దండురామాంజులు, బండిమనోహర్, సంజీవ, చందూరెడ్డి, సదాశివరెడ్డి, జాన్‌బాబు, రెడ్డిశేఖర్, మహబూబ్‌ఖాన్, సచివాలయ కన్వీనర్ మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కేవీపల్లె : అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ తిమ్మినేనిగడ్డ, అంబేడ్కర్ కాలనీ, అంబువారిపల్లె, కొండారెడ్డిగారిపల్లె తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేడ్కర్ కాలనీ ప్రజల సౌకర్యార్థం వాటర్ ట్యాంకు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తిమ్మినేనిగడ్డ, అంబేడ్కర్ కాలనీల్లో పలువురు భూముల ఆన్‌లైన్ సమస్యల గూర్చి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. భూ సమస్యలు తక్షణం పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే వీధిలైట్లు, పైపులైన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరడంతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో ఇచ్చిన హామీల్లో దాదాపు వంద శాతం అమలు చేయడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ సంక్షేమ పథకాలు అమలు అవుతున్నట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను తక్షణం పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు, పింఛన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యంతో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ప్రజలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గజ్జెల శృతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ యల్లయ్య, సర్పంచ్ రమణమ్మ, వైస్ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు సతీష్‌రెడ్డి, రామకొండారెడ్డి, దినేష్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, సి.కె. యర్రమరెడ్డి, మల్లికార్జున, సైపుల్లాఖాన్, కోర్టు సుబ్బారెడ్డి, రాంప్రసాద్‌నాయుడు, ప్రభాకర్‌రెడ్డి, సిద్ధయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్ష



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న కో ఆర్డినేటర్లు

మదనపల్లె సిటీ : పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ప్రవేశ పరీక్షలు మదనపల్లె పట్టణంలో బుధవారం ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలో జీఎంఆర్ పాలిటెక్నిక్ కాలేజీ, కేశవరెడ్డి పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాల, శ్రీ సిద్ధార్థ జూనియర్ కాలేజీ, శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కాలేజీ, జ్ఞానోదయ ఇంగ్లీషు మీడియం స్కూలు, హోప్ ఉన్నత పాఠశాలలో పరీక్షలు జరిగాయి. ఇందులో 2067 మందిలకుగాను 1859 మంది పరీక్షకు హాజరయ్యారు. కో ఆర్డినేటర్లుగా ఆంజనేయులు, జనార్దన్‌రెడ్డిలు వ్యవహరించారు. పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు.

ప్రశాతంగా పాలిసెట్ ప్రవేశ పరీక్ష

కలికిరి : కలికిరి పరిధిలో ఐదు కేంద్రాల్లో నిర్వహించిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష-2023 ప్రశాంతంగా ముగిసిందని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. మొత్తం ఐదు పరీక్షా కేంద్రాల్లో 1188 మందికి గాను 83 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. 93 శాతం అభ్యర్థులు పరీక్ష రాశారన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

కేసుల పరిష్కారానికి కృషి చేయండి

వాల్మీకిపురం : ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి అధికారులందరూ కృషి చేయాలని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఇన్‌ఛార్జ్ జడ్జి అసీఫాసుల్తానా తెలిపారు. బుధవారం స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదులు, పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అపీల్‌లేని అంతిమవిజయం లోక్ అదాలత్‌లోనే సాధ్యమని, సత్వర న్యాయమే జాతీయలోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ నెల13వ తేదీన కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తామన్నారు. దీర్ఘకాలిక పెండింగ్ కేసులు, సివిల్, క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా ఒకే రోజులో పరిష్కారం పొందవచ్చునని సూచించారు. అన్ని శాఖల అధికారులు కక్షిదారులకు అవగాహన కల్పించి, లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. అవకాశాన్ని కక్షిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

పాడిఆవుల క్రేన్‌ను సద్వినియోగం చేసుకోండి



పాడిరైతుల కోసం క్రేన్‌ను ఉచితంగా అందజేసిన దాతలు

గుర్రంకొండ : పాడిఆవుల క్రేన్‌ను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశువైద్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వర్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని తరిగొండ గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులురాజేష్‌లు పాడి రైతుల సౌకర్యార్థం క్రేన్ ఉచితంగా అందజేయడానికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దాతలు పాడిఆవుల క్రేన్‌ను ఉచితంగా అందజేయడానికి అందుబాటులో ఉంచడం శుభపరిణామన్నారు. దినివలన రోగాల బారిన పాడిఆవులను వైద్యసేవల ద్వారా బాగు చేసుకోవచ్చన్నారు. అవకాశాన్ని పాడిరైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి సలీమ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు ఎల్వీరమణ, మార్కెట్‌కమిటీ డైరెక్టర్ సురేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రకాష్, రాజేష్‌లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థినికి గాయాలు

నిమ్మనపల్లె : ఆటోలో వస్తుండగా మరో ఆటో విద్యార్థినిని ఢీకొన్న సంఘటన బుధవారం సాయంత్రం నిమ్మనపల్లె మండలంలో జరిగింది. నిమ్మనపల్లె పంచాయతీ బుసిరెడ్డిగారిపల్లెకు చెందిన చలపతి కుమార్తె టి.నందిని (11) స్థానికంగా ఐదో తరగతి చదువుతోంది. బుధవారం తల్లితో కలిసి బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామం నుంచి స్వగ్రామానికి వస్తూ మార్గమధ్యంలోని పిట్టావాండ్లపల్లెలోని నిమ్మనపల్లెకు వచ్చేందుకు ఆటో ఎక్కింది. కొండయ్యగారిపల్లె సమీపంలో ఎదురుగా వచ్చిన మరో ఆటో సైడు తీసుకునే క్రమంలో విద్యార్థినిని ఢీకొంది. ప్రమాదంలో నందిని కాలు విరిగి తీవ్రంగా గాయపడింది. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది రెడ్డి జశ్వంత్, ఏఎస్.సద్దాంలు విద్యార్థినిని మదనపల్లె ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్‌సీడీ సీడీ సర్వే లక్ష్యాన్ని సాధించాలి



ఆశాకార్యకర్తలు, ఏఎన్ఎం, వలంటీర్లతో డీపీఎంఓ లోకవర్ధన్ తదితరులు

మదనపల్లె : ఏఎన్ఎం, ఆశా, వైద్యాధికారులు సమన్వయంతో ఎన్‌సీడీ-సర్వే లక్ష్యాన్ని సాధించాలని అన్నమయ్యజిల్లా డీపీఎంఓ డాక్టర్.లోకవర్ధన్, పీఓ డాక్టర్.శేషగిరిబాబు అన్నారు. బుధవారం పట్టణంలోని రామారావుకాలనీ అర్బన్ హెల్త్‌సెంటర్‌లో మదనపల్లె అర్బన్ పరిధిలోని ఐదు కేంద్రాల వైద్యులు, ఏఎన్ఎంలు, వార్డు వలంటీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీఎంఓ డాక్టర్.లోకవర్ధన్ మాట్లాడుతూ..మదనపల్లె అర్బన్ జనాభాలో మొత్తం 74శాతం జనాభాకు మాత్రమే హెల్త్ ఐడీలు చేశారని, మిగిలిన వారికి అభా హెల్త్ ఐడీలు చేయాల్సి ఉందన్నారు. దేశంలోని ప్రతిపౌరుడికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్(అభా) అవసరమన్నారు. ప్రజలు వారి సమీప సచివాలయాల్లో హెల్త్ సెక్రటరీని కలిసి వారి ఆధార్ నెంబర్‌తో అభాను లింక్ చేసుకోవాలన్నారు. హెల్త్ ఐడీ వల్ల ప్రతి పౌరుడికి ఒక నెంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఈ నెంబర్ సహాయంతో వైద్యసేవలు పొందవచ్చన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుతో ఐ.డి.లింక్ చేస్తున్నందున దేశవ్యాప్తంగా ఒకే నెంబరులో రోగి ఆరోగ్యపరిస్థితి ఆన్‌లైన్ చేస్తామన్నారు. ప్రజలు సచివాలయాల్లో ఐ.డి. తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్.సల్మాన్‌ఖాన్, డాక్టర్.ముదాశిర, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ, ఏఎన్ఎంలు, వార్డు వలంటీర్లు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర పంటలతో అధిక ఆదాయం



అంతర పంటలను పరిశీలిస్తున్న ప్రాజెక్టు మేనేజర్

వాల్మీకిపురం: ప్రకృతి వ్యవసాయంలో అంతర పంటలు వేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చునని అన్నమయ్య జిల్లా ప్రాజెక్టు మేనేజర్ యశోదమ్మ అన్నారు. బుధవారం మండలంలోని చింతపర్తికి చెందిన శశిరేఖ ఏ గ్రేడ్ మోడల్‌ను పరిశీలించారు. రైతుకు నిరంతర ఆదాయం వచ్చేందుకు అంతర పంటలు వేయించాలని సిబ్బందికి సూచించారు. భూమిపైన జీవ వైవిధ్యం, భూమి లోపల రకరకాల వేరు వ్యవస్థ ద్వారా అనేక రకాల సూక్ష్మ జీవులు ఉత్పన్నమౌతాయని, తద్వారా మొక్కకు కావాల్సిన పోషకాలు సంవృద్ధిగా అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాసులు, పెద్ద రెడ్డెయ్య, రెడ్డి బాష, హేమలత, హరినాథ రెడ్డి పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఏఎస్పీ



టూటౌన్ సీఐ మురళీకృష్ణతో సమావేశమైన ఏఎస్పీ రాజ్‌కమల్

మదనపల్లె : మండలంలోని రాష్ట్ర సరిహద్దు చీకిలి బైలు చెక్‌పోస్టు, రామసముద్రం చెక్‌పోస్టులను బుధవారం జిల్లా ఏఎస్పీ రాజ్‌కమల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సరిహద్దు చెక్‌పోస్టుల్లో నగదు, మద్యం, అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం మదనపల్లె రెండో పట్టణసీఐ మురళీకృష్ణతో టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో సమావేశమయ్యారు. పట్టణంలో సారా, కర్ణాటక మద్యం తయారీ, అమ్మకాలపై ఆరా తీశారు. మద్యం దుకాణాల పక్కన మద్యం తాగేందుకు అనువైన ప్రాంతాలు ఏర్పాటు చేసి గొడవలకు కారణమవుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని సీఐను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఐ లోకేశ్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

భారతావనికి వెలుగు దివ్వె మహాభారతం

రామాపురం : భారతావనికి వెలుగు దివ్వె మహాభారతమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న పంచమవేదం మహాభారత యజ్ఞంలో బుధవారం శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ధర్మాన్ని, న్యాయాన్ని, సత్యాన్ని ఆచరించినప్పుడే జయం కలుగుతుందని, అంతిమ విజయం ధర్మానిదేనన్నారు. చిన్న పిల్లలు దగ్గర నుండి స్త్రీలు, పురుషులు, వృద్ధులు వరకు ఎవరెవ్వరు ఏఏ సమయంలో ఎలాంటి పనులను చేయాలన్నా నిర్ణయాన్ని అన్ని వర్గాల వారు పాటించాల్సిన ధర్మాలను మహాభారతంలో వివరిస్తుందన్నారు. భారతమాత దాస్య విముక్తి కోసం శంఖారావం చేసిన లోకమాన్య బాలగంగాధర్ తిలక్ ప్రవచించిన ఖర్మయోగానికి మహాభారతం అందులోని భగవద్గీత కేంద్ర బిందువుగా కనిపిస్తుందన్నారు. మనిషి జీవితంలో ఎదురయ్యే సంఘర్షణలన్నింటికీ మహాభారతం కథలు స్ఫురిస్తాయన్నారు.

ఎంపీ సొంత నిధులతో బోరు, మోటారు ఏర్పాటు



బోరు వాహనం వద్ద పూజలు చేస్తున్న నాయకులు

పీలేరు రూరల్ : మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ ఇందిరమ్మకాలనీ సమీపంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆటో నగర్ కాలనీలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి సొంత నిధులు రూ. 3.50 లక్షలతో బోరు, మోటారు, పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ రాష్ట్రకార్యదర్శి ఎ.ఎస్. హుమయూన్ అన్నారు. బుధవారం నూతన బోరుకు పూజలు చేసి డ్రిల్లింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్య పరిష్కారానికి ఎంపీ ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆటో కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు బోదేషావలి, రాజేంద్ర, సైపుల్లా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మినీ గోకులం షెడ్ల బిల్లులపై సమీక్ష



మాట్లాడుతున్న ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్

వాల్మీకిపురం : పెండింగ్‌లో ఉండే మినీ గోకులం షెడ్ల నిర్మాణాలపై బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో మండలంలో 66 గోకులం షెడ్ల నిర్మాణం చేపట్టారన్నారు. పెండింగ్‌లో ఉండే బిల్లుల వివరాలను ఉపాధి హామీ సిబ్బందికి అందించారని, వారంలోపు పెండింగ్ వివరాలు అప్‌లోడ్ చేయాలన్నారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలన్నారు. అనంతరం హౌసింగ్ లబ్ధిదారులకు ఇవ్వవలసిన బిల్లులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు సుధీర్ రెడ్డి, అనూష, చరిత, ఏపీవో ప్రసాద్, ఉపాధి హామీ సిబ్బంది చిన్నప్ప, చంద్రబాబు, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఆర్ మైనార్టీ గురుకుల కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

వాల్మీకిపురం : స్థానిక తరిగొండ రోడ్డులోని ఏపీఆర్ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభ మయ్యాయని కళాశాల ప్రిన్సిపల్ రమామంజుల తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో 32, బైపీసీ గ్రూపులో 32, సీఈసీ గ్రూపులో 28 ఖాళీలు ఉన్నాయన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో ఎస్ఎస్‌సి పరీక్షలో అర్హత సాధించిన వారు మాత్రమే అర్హులన్నారు. ఉచిత విద్య, ఉచిత వసతి, ఉచిత భోజనం సదుపాయంతో పాటు ఇంగ్లీష్ మీడియం విద్య బోధన, డిజిటల్ తరగతుల నిర్వహణ ఉంటుందన్నారు. ఫస్ట్ ల్యాంగ్వేజ్ ఉర్దూ బోధించడం జరుగుతుందని, ప్రతి రోజు పాలు, గుడ్డు, రాగిజావ, చిక్కి, అరటి పండ్లు, వారంలో రెండు రోజులు చికెన్, విశాలమైన క్రీడా మైదానం, యోగ తదితర సౌకర్యాలు ఉన్నాయన్నారు. అర్హులైన మైనార్టీ విద్యార్థులు ఏపీఆర్ఎస్.ఏపీసీఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు ఫారాలను డౌన్‌లోడ్ చేసుకొని, కళాశాలలో అందించాలని, లేదా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపవచ్చునన్నారు. వివరాలకు 8008304066ను సంప్రదించాలన్నారు.

శుభ్రతతో కుష్టు నుంచి విముక్తి



లెప్రసి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి, తదితరులు

కలకడ : శుభ్రతతో కుష్టు (లెప్రసి)నుంచి విముక్తి, విమోచనం పొందవచ్చునని మండలంలోని ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పీహెచ్‌సీలో ఎస్ఎస్ఓడి కార్యక్రమంలో భాగంగా నంబూరువాండ్లపల్లె, ఎర్రకోటపల్లె ప్రత్యేక అవగాహ కార్యక్రమం నిర్వహించారు. లెప్రసీ ఉన్నవ్యక్తులకు డిపార్మేటివ్ కాళ్లు, చేతులు బకెట్‌లో పెట్టి శుభ్రం చేయడం, చర్మం మృదువుగా ఏర్పడి, పుండ్లు, గాయాలు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. డాక్టర్ జవహర్‌బాబు, హెంపీహెచ్ ఈఓ జయరామయ్య, ముజీబ్‌బాషా, రెడ్డెమ్మ, భారతమ్మ, వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

పీవీరావు ఆశయాలు కొనసాగిద్దాం



పి.వి. రావుకు నివాళులర్పిస్తున్న దళితనాయకులు

పీలేరు : మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి. రావు ఆశయాలను కొనసాగిద్దామని మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. ధరణి కుమార్ అన్నారు. బుధవారం పీలేరులో పి.వి. రావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల అభ్యున్నతికి పి.వి. రావు విశేష కృషి చేశారు. నిరంతరం అంబేద్కరిజాన్ని నిలబెట్టడానికి పరితపించిన గొప్ప యోధుడని, కులాల మధ్య అంతరాలను పారద్రోలడానికి ఐఏఎస్ ఉద్యోగాన్ని వదులుకున్నారని తెలిపారు. మాలమహానాడు నాయకులు జెట్టి మల్లికార్జున, గట్టప్ప, సుభాష్, లోకనాథ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పోరాట యోధుడు పివి రావు

వాల్మీకిపురం: సామాజిక పోరాట యోధుడు పివి రావు అని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య అన్నారు. బుధవారం పివి రావు జయంతి సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడన్నారు. కార్యక్రమంలో నాయకులు సుధాకర్, శ్రీనివాసులు, దిలీప్ కుమార్, అశోక్ కుమార్, హరికృష్ణ, ప్రభాస్, అశోక్, సుమిత్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



బాస్కెట్‌బాల్ క్రీడకారులతో డీఎస్‌డీఓ, కోచ్‌లు

మదనపల్లె సిటీ : వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డీఎస్‌డీఓ షేక్‌షఫీ అన్నారు. బుధవారం స్థానిక బీటీ కాలేజీ మైదానంలో బాస్కెట్‌బాల్ వేసవి శిక్షణ శిబిరంను సందర్శించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లాలో 50 చోట్ల వేసవి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్పెషల్ కోచ్‌తో శిక్షణ ఇస్తున్నామన్నారు. క్రీడల్లో మెలకువలు నేర్చుకోవాలన్నారు. ముగింపు రోజున సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కోచ్‌లు నటరాజ్, మహమ్మద్ పాల్గొన్నారు.

చెత్తను తొలగించిన అటవీ సిబ్బంది

సిద్దవటం : సిద్దవటం రేంజిలోని చెత్తాచెదారాలను బుధవారం అటవీ అధికారులు, సిబ్బంది తొలగించారు. రేంజర్ ప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మిషన్ లైఫ్ అనే కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ తరపున డీఎఫ్ఓ నాగార్జునరెడ్డి ఆదేశాల మేరకు సిద్దవటం చెక్‌పోస్టు వద్ద చెత్త, చెదారం తొలగించారు.